# అమ్మ కూచి ఘృతాచి

- డా. మంతెన సూర్యనారాయణరాజు

''ఇదెక్కడి మిడిమేళమోగాని మొగుడొదిలేశాకా మొత్తల శృంగారం, ఇల్లొదిలేశాకా ఇడుపుల శృంగారమంటారు ఇదేగావును'' అంటూ బుగ్గలు నొక్కుకుంటూ గుర్రపుబండి ఎక్కుతున్న అన్నమ్మ కూతురు ఉత్తర నుద్దేశిస్తూ అంది ఎదురింటి వెంకాయమ్మ. ప్రక్కనే వున్న ఆమె తోటికోడలు కామాక్షి మూతి మూడువంకర్లు తిప్పుతూ ''ఏం చెబుతాం... అక్కా! కూతుర్ని నాలుగు తన్ని కాపురానికి పంపాల్సింది పోయి, సిన్మాస్టార్‌ని చేస్తుందట. సినేమా... స్టార్‌ని. అదసలు కన్నతల్లేనా! నయానో భయానో నచ్చజెప్పి దాని కాపురం చక్కబెట్టాలి గాని ఇంటా వంటా లేని ఈ వేషాలేవిటో! ఈ విడ్డూరాలేవిటో!!'' అంటూ వెంకాయమ్మ మాటకు వంత పాడింది.

అన్నమ్మ వాళ్ల మాటలకు మెటికలు విరుస్తూ ''పాపిష్టోళ్లు! పాపిష్టి కళ్లు. నా కూతురు బాగుపడటం చూళ్లేక వీళ్లకు కళ్లు కుడుతున్నాయి. అది అప్పుడే రెండు సిన్మాలలో, నాలుగు టి.వి సీరియల్స్‌లో నటించి కారు కొనుక్కుంది. రేపు బంగ్లా కూడా కొనుక్కుంటుంది. అప్పుడు బాగా ఏడిద్దిరిగాని. జరుగు ముందుకి'' అంటూ తాను ఆ తోటికోడళ్లను ఉద్దేశించి బండెక్కుతూ గట్టిగా అరిచింది. అప్పుడే పొలం నుంచి వస్తున్న వారి భర్తలు అన్నమ్మ మాటలు ఆలకించారు. ఇద్దరూ కూడబలుక్కున్నట్లుగా ''సరదా తీరిందా! లోపలికి నడవండి'' అనడంతో తోటికోడళ్లిద్దరూ లోనికి వెళ్లిపోయారు.

• • •

అభిమానులందరికీ ఆటోగ్రాఫులు ఇచ్చింది ఘృతాచి. బ్రా-మోడల్ మొహమల్ హేండ్‌లెస్ జాకెట్, స్కర్టు వేసుకుని ముందుకు వెళ్తున్న ఆమె వైపు ఓ యువకుడు నూనూగు మీసాలవాడు ఓ లుక్ వేశాడు. ఇరవై రెండేళ్లకే స్టార్ హోటల్స్‌కు ఒక డైరెక్టరైన నితీష్. అతను కోటీశ్వరుడైన మోహన్‌కుమార్ కొడుకు. నితీష్‌కి ప్రక్కగానే వాలి అనే అతని మిత్రుడున్నాడు. స్నేహితుణ్ణి గమనిస్తూ ''గురూ! మన గెస్ట్‌హౌస్‌కి రాత్రికి... అదే ఈ రాత్రికి... తీసుకొచ్చే ఏర్పాటు చేయనా!'' అన్నాడు. నితీష్ అలాగే అన్నట్లు అతనికి కన్ను కొట్టాడు. ఈలోగా ఒక సినిమా పత్రిక విలేఖరి సంపాదక వర్గం సలహా మండలిలో సభ్యుడైన వ్యక్తి ఆమెను అడ్డుకుని ఒక రెండు ఫోటోలు తీసి ఆమె అందాల్ని ఫిలింలో బంధించాడు.

''మేడమ్ జస్ట్ ఎ మినిట్! మీతో మినీ ఇంటర్వ్యూ! మాది కొత్తగా పెట్టిన సినిమా పత్రిక. మీలాంటి అప్‌కమింగ్ ఆర్టిస్టులను ఎక్స్‌పోజ్ చేస్తుంటాం వచ్చే ఇష్యూలో మీ ఫోటో వేసేస్తా!'' అంటూ ఆమెనే తుమ్మబంకలా అంటుకుపోతూ ఓచోట ఆపేశాడు. తన ఫోటో సినిమా పత్రికలో టైటిల్ పేజీమీద వేస్తానంటే బ్లో-అప్ వేస్తానంటే ఏ తారకి ఆశ వుండదు. అయిష్టంగానే అతనిముందే కుర్చీలో కూర్చుంటూ స్టైల్‌గా ''ముందు మా మమ్మీని అడగండి. ఆమె ఓ.కె చేసేదాకా నేను నోరువిప్పను'' అంది. అతగాడు బ్రతిమాలాడు. తనవైపు చూస్తున్న తల్లితో ''సరే మమ్మీ! నువ్వు ఆ ఆనందగిరీ ప్రొడక్షన్స్ వాళ్లకి నా కాన్షీట్లు గురించి మాట్లాడుతూ వుండు. నేను ఈ పని ముగించేసుకుని వచ్చేస్తా'' అంది. అన్నమ్మ సరేనన్నట్లు బుర్ర ఊపింది.

ఒకటికి రెండుసార్లు పెదాలకు రాసుకున్న లిప్‌స్టిక్ హేండ్ కర్చీఫ్ లైట్‌గా తుడుచుకుంది. గాలి ఆడక ఇబ్బంది పడ్తున్నట్లు ''తొందరగా కానీయండి'' అంటూ అతనిని కంగారుపెట్టింది. ''అన్నట్లు మా అసలు పేరు ఉత్తరట గదా! మరెందుకు ఘృతాచి అని మార్చుకున్నారు?''

''మమ్మీకి ఆ పేరు ఇష్టంలేక మార్పించింది. పైగా రంభ, ఊర్వశి, మేనక అంటూ దేవతల్లో అప్సరసల పేర్లు మా సినిమావాళ్లు పెట్టుకోవడం చూశారుగా! అందులో ఘృతాచి మిగిలి వుంది. అందుకని మన రెడ్డినాయుడుగారు తన సినిమాలో నాకు హీరోయిన్ వేషం ఆఫర్ చేస్తూ మమ్మీ పర్మిషన్ తీసుకుని మార్చారు'' అంటూ నవ్వేసింది.

''మీకిదివరలో పెళ్లయ్యిందట గదా'' ఆ ప్రశ్న పూర్తి కాకుండానే ఆమె ముఖంలో రంగు మారిపోయింది. లేచి వెళ్లబోతూ ''నాన్‌సెన్స్! మమ్మీ నువ్వొక్కసారొచ్చి ఈయన ప్రశ్నలకి జవాబులు చెప్పు. ఎక్స్‌క్యూజ్‌మీ! నాకెందుకో మీకోసం నా అమూల్యమైన టైం వేస్టు చేసుకోవడం ఇష్టంలేదు'' అంది. అన్నమ్మ అతగాడిని ప్రక్కకు పిల్చి కొన్ని పచ్చనోట్లు అతని చేతిలో ఎవరూ చూడకుండా పెట్టింది. అతని ముఖంలో నవ్వు పుట్టింది. ఆమె చెప్పిన అంశాలలో వున్నవీ లేనివీ అన్నీ వ్రాసుకుని అమ్మా కూతుళ్ల దగ్గర సెలవు తీసుకుని, వంగి వంగి దణ్ణాలెడ్తూ వెళ్లిపోయాడు.

• • •

వాలి పుణ్యమా అంటూ నితీష్ తన గెస్ట్‌హౌస్‌కి ఘృతాచిని రాత్రి తొమ్మిది గంటలవేళ ఖరీదైన విదేశీ కారులో తీసుకొచ్చాడు. నితీష్ విదేశీ మద్యం బాగా తాగాడు. ఆమె ఎంత వద్దని మొరపెట్టుకుంటున్నా వినిపించుకోకుండా ఘృతాచికే పట్టించేశాడు. వాలి ఫ్రంట్ రూమ్‌లో దేశవాళీ సరుకు సేవిస్తూ, చిప్సు నములుతూ తనలోతానే ఏదో వాడుతూ వుండిపోయాడు. మిగిలిన కాస్త పనీ అయ్యిందనిపించి పదివేల కట్టలు రెండు ఆమె చేతికి అందించాడు. ఘృతాచి మందు ఇమడక వాంతులు చేసుకోబోయింది. కళ్లు తిరిగి కడుపు నొప్పితో గిలగిల కొట్టుకోసాగింది.

నితీష్‌కి దిక్కుతోచక ఇప్పుడెలా అనుకుంటూ వెళ్లి తాగుతూ మజాలో తేలిపోతూ నేలమీద దొర్లుతున్న వాలిని లేపాడు. డ్రైవర్‌ని తీసుకుని వెళ్లి అర్జెంటుగా డాక్టర్ కరుణాకర్‌ని ఇక్కడున్నట్టు తీసుకురమ్మని చెప్పాడు. వాలికి ఎక్కిన నిషాలో కొంత దిగినట్లైంది. ముఖం నీళ్లతో కడుక్కున్నాడు. వెంటనే డ్రైవర్‌ని లేపి బయల్దేరాడు. ఇక్కడ ఆమెకేదన్నా జరిగితే రేపు అన్ని పత్రికలలో తన మిత్రుడి పేరు, తన పేరు, తండ్రి పేరు మొదటి పేజీలో ప్రచురించడం జరుగుతుందని నితీష్ భయపడ్డాడు. వాళ్లిద్దరూ కార్లో అలా వెళ్లాకా ఆమె తల దిమ్ముగా వుందంటే ఫ్రిజ్ తీసి బటర్‌మిల్క్ గ్లాసులో పోసి ఘృతాచికిచ్చి తాగమన్నాడు. ఆమె తాగింది. కాని ఆ మజ్జిగ ఇమడక బాత్రూంలోకెళ్లి భళ్లున కక్కింది.

వాలి పది నిమిషాల్లో డాక్టర్‌ని అక్కడికి తీసుకువచ్చాడు. అతడు తన కార్లోనే వచ్చాడు. డాక్టర్ ఆమెకు ఏదో ఇంజక్షన్ చేశాడు. వాంతులు కట్టడ్డాయి. కడుపు నొప్పి మాత్రం తగ్గినట్టు లేదు. తాను ఆమెను తన



స్వంత డిస్పెన్సరీకి తీసుకెళ్లి ఇంటెన్సివ్ కేర్‌లో వుంచుతానన్నాడు కరుణాకర్. నితీష్ వాలిని కూడా డాక్టర్, ఘృతాచిలతో బాటు వెళ్లమన్నాడు. డాక్టర్ చేతిలో పది వేలు పెడుతూ ''డాక్టర్ డాక్టర్! ఎలాగైనా ఆమెకు తగ్గేలా చేసి, ఎటువంటి మాటా నాకుగానీ, డాడీకిగానీ రాకుండా చెయ్యండి'' అన్నాడు. క్వశ్చన్ మార్క్ ఫేసుతో వున్న డాక్టర్ ముఖం చూసి మరో ఐదువేల కట్ట అతనికి అందించి తను తన కార్లో ఇంటికెళ్లిపోయాడు. వాళ్లు ముగ్గురూ డాక్టర్ కార్లో వెళ్లిపోయారు. అదృష్టవశాత్తూ ఘృతాచికి చావుతప్పి కన్నులొట్టపోయినంత పనయ్యింది. దానికితోడు పాతజబ్బులు కొన్ని అప్పుడే బయటపడి పలకరించాయి. గత్యంతరం లేక మరునాడు సినిమా షూటింగు ఎగ్గొట్టింది. తిక్కలోడైన ఆ ప్రొడ్యూసర్ తిక్క రేగి కోర్టు కెక్కాడు. ఘృతాచి ఎంత మొత్తుకున్నా వినకపోవడంతో కేసు ఉచ్చులా బిగుసుకుపోవడం మొదలెట్టింది. ఎలాగైతే తన ఇన్ఫ్లుయెన్స్ అంతా ఉపయోగించి రాజీ చేసుకునేటప్పటికి చేతి చమురు పాతికవేలు తిరుక్షవరమయ్యాయి.

• • •

ఎక్స్‌పోజింగ్ డాల్స్‌గా మారిపోతున్న ఈనాటి సినిమా కథానాయికలు ఎన్నో నీతి పాఠాలు చెప్పడానికి పెద్దతెరమీదా, బుల్లితెరమీదా తెగ అవస్థలు పడిపోతుంటారు. అందరిలాగే తనూ అవసరాన్నిబట్టి ఎక్స్‌పోజింగ్ చేస్తుంటానని ఘృతాచి ఒక ఇంటర్వ్యూలో చెప్పింది. అదీగాక అదీ మా అమ్మగారి పర్మిషన్ తీసుకునేనని కొసమాటగా తల్లిమీదికి తప్పును నెట్టేసింది. ఇటువంటి స్టేట్‌మెంట్స్ వినడానికి ఎంత హైన్యంగా వుంటాయి. చదవడానికి కూడా అసహ్యమే! ఏ తల్లైనా తన కూతుర్ని నగ్నంగానో, అర్ధనగ్నంగానో చూపాల్సినవన్నీ చూపించమంటూ ఏ నోటితో చెబుతుంది నిజంగా! లేదా డబ్బు కోసం వున్న అందాన్ని దాచుకోవడం దేనికి చూపించమ్మా! అయినా చూసేవాళ్లకి లేని సిగ్గు మధ్యలో నీకెందుకు పిచ్చిదానా అందంటే ఆమె తల్లే కాదు. తల్లి పాత్ర నిజ జీవితంలో పోషిస్తున్న కిరాయి మనిషన్నమాట. వారం రోజుల క్రితం తనను ఇంటర్వ్యూ చేయబోయి భంగపడ్డ వ్యక్తి- అన్నమాట నిలబెట్టుకున్నాడు. ఆ పత్రిక ముఖచిత్రం ఘృతాచిదే! అదిరిపోయే కోణంలోంచి తీశాడు. లోపలి పేజీలో బ్లో-అప్. ఇంటర్వ్యూ తన తల్లే తన తరఫున వీరలెవల్లో ఇచ్చింది.

ఘృతాచి మూడో సంవత్సరం తిరక్కుండానే మూడంతస్థుల బిల్డింగ్ జూబ్లీహిల్స్‌లో కట్టేసింది. అడపదడప తమిళ చిత్రాల్లోనూ నటించి చెన్నైలో కూడా ప్రిస్టేజియస్ ఏరియాలో ఎపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్ కొనగలిగింది. చేతినిండా డబ్బు, రాజకీయ నాయకుల అండ, వ్యాపారవేత్తల ప్రాపకం పెంచుకోగలిగిన ఆమె సినిమా సినిమాకీ అనూహ్యంగా రేటు లక్షలకు లక్షలు పెంచేసింది. నేడు ఆమె ఏడిస్తే జనం ఏడుస్తారు. తను వేసిన ప్రతి కుళ్లు జోక్కీ నిర్మాతలు, డైరెక్టర్లూ పడి పడి నవ్వుతారు. అంతేకాదు ఆమెకు చిన్న దెబ్బ తగిలితే చలించిపోతారు ప్రేక్షకులు. ఆమెకా దెబ్బలు తగ్గాలని ముక్కోటి దేవతలను హిందువులు, అల్లాని ముస్లిములు, జీసస్‌ని క్రైస్తవులూ ప్రార్థిస్తారు కూడా.

ఊటీలో షూటింగ్ స్పాట్ దగ్గర్నుంచి షూటింగ్ పూర్తి కాగానే లాడ్జికొచ్చింది ఘృతాచి. స్నానం చేసి నైటీ వేసుకుని సోఫాలో కూర్చుని ఫిలింఫేర్ తిరగేయసాగింది. అప్పుడే ఎవరో బజర్ నొక్కారు. ఈ టైములో ఎవరొస్తారు చెప్మా! బహుశా ఏ వి.ఐ.పి.నో, డైరెక్టరో, నిర్మాతో, రూమ్‌బాయో లేక ప్రొడక్షన్ వాళ్లయ్యుంటారని తలుపు తీసింది. ఎదురుగా ఒక అపరిచితుడు. గజ నిమ్మపండులాగున్నాడు. సిల్కులాల్చీ, తెల్లని స్వచ్ఛమైన గ్లాస్కోపంచె కట్టుతో ఎడమచేతికి మల్లెపూ



## పిసినారి

''మీ పిసినారితనం మండిపోనూ మల్లెపూలు తెమ్మంటే రెండు రూపాయిలవి తెస్తారా?''

''అవి ఫ్రిజ్‌లో పెట్టి రోజుకు రెండు చొప్పున పెట్టుకో.''

## అమ్మ పెళ్లి

సినిమా హీరోయిన్‌ని అడిగాడు విలేఖరి-

''మీ పెళ్లెపుడు?''

''మా అమ్మ పెళ్లయిన తరువాత ఆలోచిస్తాను.''

## చల్లగా

కొత్తదంపతుల్ని ఆశీర్వదిస్తూ...

''మీరు పదికాలాలపాటు చల్లగా జీవించండి.''

''అయితే మీరు ఫ్రిజ్ కొనివ్వండి'' అడిగారు ఆ దంపతులు.


- సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి (కొమరగిరిపట్నం)

## తలనొప్పి

''మీతో మాట్లాడుతుంటే నాలోని తలనొప్పి ఎక్కడికి పోతుందో అర్థంకాదంటే నమ్మండి'' కృతజ్ఞతాపూర్వకంగా అన్నాడు పరమానందం.

''ఎక్కడికీ పోదు నేరుగా నా తలలోకి వచ్చేస్తుంది.'' ఆవేశాన్ని ఆపుకోలేక అన్నాడు గోవిందం.

- పెనుమాక దేవానంద్‌శ్రీ (ధర్మవరం)




లదండ చుట్టుకుని వాటిని ఆఘ్రాణిస్తూ ''హాయ్!'' అంటూ విష్ చేశాడు. బాగా తాగినట్టున్నాడు. కళ్లు చింతనిప్పుల్లాగున్నాయి. నిలబడలేకపోతున్నాడు. తన తల్లి అన్నమ్మ లోపల గదిలో సర్వెంట్ మెయిడ్ చేత వళ్లు పట్టించుకుంటోంది. ఘృతాచి ''ఎవరు మీరు? ఏం కావాలి?'' అని అడిగింది.

అతగాడు ''ఉహు! ఉహుహు! ఊహుహుహు...'' అంటూ వికృతంగా నవ్వాడు. రెండు అడుగులు ముందుకేసి ''నే...ను. నేనే! ఉ... ఉత్తరా! న...న్ను మర్చిపోయావా! నా సూట్...కి వస్..స్..తావా! నేనే లోపలికి ర..ర.. రానా'' అన్నాడు.

బాగా మందు కైపు తలకెక్కినట్లుంది అతగాడికి. అలవాటుగా ''అమ్మనడిగి చెబుతా! అరెరె! ఛ ఛ! ప్రతీదానికీ ఇదో పాడు డైలాగ్ అలవాటైపోయింది'' అని నాలుక కరుచుకుంది. లేచి ''మమ్మీ! మమ్మీ! వీడెవడో బాగా తాగి గలాటా చేస్తున్నాడు. ఓసారిలారా! ఫోన్లో ప్రొడ్యూసర్ రాయుడుగార్ని పిలు'' అంది. అన్నమ్మ అక్కడికి రావడంతో ఘృతాచి లోనికెళ్లింది. వీడియో ఆన్ చేసింది.

''ఓ...! అత్తమ్మా! ఉహు!..ఉహుహు! ఊహుహు! నీ కూతురికన్నా నువ్వే బాగున్నావే!'' అనేశాడు అతగాడు.

లోపలికెళ్లి ఘృతాచి వీడియో చూస్తున్నదేకాని, నా పేరు ఇతగాడికెలా తెల్సు అంటూ మధ్య పడసాగింది. అన్నమ్మ తన అందానికి తట్టుకోలేకపోయింది. పైట జారుతూండగా క్రింది పెదవి మునిపంట నొక్కుతూ కోరిక నిండిన కళ్లతో నేలచూపుల్తో ''నా యేజ్ ఇప్పుడెంతనుకున్నారు? ఓన్లీ థర్టీ ఫైవ్!'' అంది. ''ఛా..! ఛా..! అయితే నీకూ... కూతురికి పదిహేనేళ్లే! నమ్మలేను... ఐ కాంట్ బిలీవ్! బై! వస్తా!'' అంటూ ఓ ఫ్లైయింగ్ కిస్ విసిరి అక్కణ్నుంచి ఊడుతున్న పంచె సరిజేసుకుంటూ వెళ్లిపోయాడు.

• • •

ఆరోజు సాయంకాలం ఐదున్నరకి ఘృతాచి పి.ఎ ఫణిప్రసాద్ వచ్చాడు. వెంటనే కుర్చీని ఆమెకు దగ్గరగా లాక్కుని కూర్చున్నాడు. ఈమధ్య అతని ప్రవర్తనలో చెప్పుకోదగ్గ మార్పు కనిపిస్తోంది. ''మేడమ్! మిమ్మల్ని పెట్టి నేనో సిన్మా తీద్దామని ప్లాన్ చేస్తున్నాను'' అని సరాసరి విషయంలోకి వచ్చేశాడు. ఘృతాచి ''అయితే మా మమ్మీని అడగండి'' అంది అలవాటు పడ్డ ధోరణిలో.

''అదికాదు. నేను మిమ్మల్ని సీరియస్‌గా అడుగుతున్నా! నేను సిన్మా తియ్యడానికి మధ్య అవిణ్ణడిగేదేమిటి? అయినా ప్రతీదానికీ మీరు మా మమ్మీనడగండి అనడం చాలా ఎబ్బెట్టుగా అనిపిస్తోంది. బంగ్లా, కారు, బోల్డు చిల్లర, బంగారం వగైరాలన్నీ సంపాయించుకున్నాకా చిన్న పాపాయిలా ఏక్ట్ చెయ్యడం బాగుండదు'' అన్నాడు.

''వెరీగుడ్ తియ్యండి. మరి నా రేటు మీరు భరించగలరా! అమ్మనడిగితే మరో రెండు లక్షలు ఎక్కువే చెబుతుంది. అయినా ఇప్పట్లో చేతిలో పది పిక్చర్లున్నాయి.

కాల్షీట్లు ఖాళీ లేనేలేవు. ఎలాగ?'' అంది. ''మీరు ఊ అంటే రాత్రిళ్లు షూటింగ్ పెట్టుకుంటాను. నెలరోజులకు షూటింగ్ పార్ట్ అయిపోతుంది. ఇక మీ రేటు విషయం అంటారా! అసలు సొమ్మే ఇవ్వను. నటించనంటారా! లోగడ మీరు నటించిన బ్లూఫిలింస్ నాదగ్గరున్నాయి. బ్లాక్‌మనీ వివరాలు, ఇన్‌కంటాక్స్ వాళ్లకి నామం పెట్టిన బకాయి వివరాలూ వున్నాయి. అంగీకరిస్తే వెల్ అండ్ గుడ్. లేదా! మీ బ్రతుకు పుస్తకంలో ఏ పేజీలో ఏముందో అన్నీ వెలుగులోకొస్తాయి. జాగ్రత్తగా ఆలోచించండి'' అంటూ నీలుగుతూ మాట్లాడాడు. ఇదంతా లోపల్నుంచి వింటున్న అన్నమ్మ కోపంతో అక్కడికొచ్చి ఫణిని రెండు లెంపకాయలు కొట్టింది. ఫణి తోకతొక్కిన తాచులా లేచి బైటికి వెళ్తూ వెళ్తూ బిగ్గరగా ''నీ అంతు చూస్తానే ముసిలీ!'' అన్నాడు. వాడు గండెలు తీసిన బంటని అన్నమ్మకి తెలుసు. వీడినిలా వదిలేస్తే లాభం లేదని అన్నమ్మ ఫోన్ డైరెక్టరీ తీసి తెలిసిన పోలీస్ ఆఫీసర్‌కి ఫోన్ రింగ్ చేసింది.

విషయం ఘృతాచి చేత అతగాడికి వివరింపజేసింది. మరునాడు కరీంనగర్ జిల్లా ఓ పల్లెటూళ్లో రుద్రక్క షూటింగ్ జరుగుతోంది. టైటిల్ రోల్ ఘృతాచి చేస్తోంది. రాత్రి పేకప్ అయ్యాకా ఎక్కడో బాంబు పేలింది. అదే అదనుగా ఎన్‌కౌంటర్ పేరుతో స్కూటర్ మీద వెళ్తున్న ఫణిప్రసాద్ మీదికి రివాల్వర్ బుల్లెట్ దూసుకుపోయింది.

అతను నేలకొరిగిపోయాడు. స్కూటర్ చెట్టుకు గుద్దుకుని తుత్తునియలైపోయింది. తెల్లవారేటప్పటికి సినిమా రంగానికి చెందిన ప్రముఖ తార కుమారి ఘృతాచి పి.ఎ ఫణిప్రసాద్ తీవ్రవాదులతో చెయ్యి కలిపి, అనుమానాస్పద పరిస్థితుల్లో అకాల మరణం పాలయ్యాడని వార్త ప్రచురింపబడింది. అతని కుటుంబానికి ఘృతాచి ఏభై వేలు విరాళం ప్రకటించింది. అన్నమ్మ పోలీస్ ఆఫీసర్‌గారి భార్యకి తాము సింగపూర్ నుంచి తెప్పించిన రవ్వల గాజులు ప్రజెంటేషన్ పంపించింది.

నిజం చెప్పొద్దూ! ఘృతాచి అమ్మకూచిలా నటిస్తుంది. బయటి ప్రపంచానికి ఆమె అమాయకురాలు. కాని నిజ జీవితంలో అన్నమ్మ ఒక కాని మనిషి. అటువంటి అమ్మకు పుట్టిన ఘృతాచి అమ్మకూచి కాదు. పాపాలకు కాణాచి.

★